# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ

**పత్రికా ప్రకటన** **తేది.21.10.2025.**

**తిరుమల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో నిత్యాన్నధానం నకు సురక్షా కమిటీ కన్వీనర్ శ్రీ కె.నరసయ్య గారి ఆధ్వర్యంలో 10 టన్నుల కూరగాయల లారీను ప్రారంభించిన పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి దంపతులు.**

ఈ రోజు పోలీసు కమిషనర్ కార్యలయం వద్ద నుండి తిరుమల బ్రహ్మోత్సవాల నేపధ్యంలో తిరుమల తిరుపతి దేవస్థాన నిత్యాన్నధానంకు ఎన్.టి.ఆర్.జిల్లా సురక్ష కమిటీ మరియు వెంకటేశ్వర భక్త సమాజం వారు ఆధ్వర్యంలో 10 టన్నుల కూరగాయలను వితరణ ఇవ్వడం జరిగింది. ఈ సంధర్భంగా నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ గారి దంపతుల చేతులమీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి కూరగాయలు లారీని ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్బంగా నగర పోలీసు కమిషనర్ గారు మాట్లాడుతూ..... తిరుమలలో లక్షలాది మంది కి అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది, అనేక సంస్థలు అన్న దానం కోసం కూరగాయలు వితరణగా ఇస్తున్నారు, నేడు విజయవాడ నుంచి వెంకటేశ్వర భక్తి సమాజం, సురక్ష కమిటీ లు పది టన్నుల కూరగాయలు టిటిడి అన్నదానానికి పంపిస్తున్నారు, సురక్ష కమిటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, నగరంలో సుమారు పది వేల సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయడానికి ఈ సురక్షా కమిటీలు కీలకంగా వ్యవహరించాయి. మానవ సేవే మాధవ సేవ అనే విధానాన్ని అవలంబిస్తున్నారు, ప్రజా సేవ లో ముందుటున్న సురక్ష కమిటీ ని అభినందిస్తున్నాను, అన్నంపర బ్రహ్మ స్వరూపం అంటారు... అందుకే అన్నదానం కు అనేక మంది సహకారం అంధిస్తున్నారు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి దంపతులు, డి.సి.పి. శ్రీమతి కె.జి.వి. సరిత ఐ.పి.ఎస్.గారు, సురక్షా కమిటీ కన్వీనర్ కుదరవల్లి నరసయ్య గారు, బొప్పన మహీనాథ్ గారు, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి గారు వెంకటేశ్వర భక్త సమాజం వారు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.